


నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక


# తెలంగాణ జిల్లాలు


ఆదివారం 12, మే 2024 పేజీలు: 04




## పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలకు

# బుద్ధి చెప్పాలి..

- కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి..
- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 11: ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్,బిజెపి పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని కోరారు. శనివారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోరుతూ మండలంలోని వెలికట్ట, నాంచారి మడూరు,చింతలపల్లి, వెంకటాపురం, హరిపిరాల, అమర్ సింగ్ తండా,దుబ్బ తండా గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో డప్పు చప్పులు, కోలాటాలతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే సామాన్యులకు మిగతా 2లో..



## రఘువీర్ గెలుపునకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

# భారీ రోడ్‌షో..

- నల్గొండ జిల్లా కాంగ్రెస్ ఖిల్లా..
- అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో వచ్చిన మెజారిటీ కంటే ఎక్కువ రావాలి..

మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 11: నల్గొండ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలో శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు షోలో పాల్గొన్న నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గౌ.శ్రీ కుందూరు రఘువీర్ రెడ్డి, నల్గొండ డి.సి.సి అధ్యక్షుడు గౌ.శ్రీ కేతావత్ శంకర్ నాయక్, ఈ కార్యక్రమానికి వేలాదిగ కదిలి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ జిల్లా అంటేనే కాంగ్రెస్ పార్టీ ఖిల్లా అనే పేరుని మరోసారి మీరు ఇచ్చే అత్యధిక మిగతా 2లో..



## మాదిగల సంపూర్ణ మద్దతు

# డాక్టర్ మల్లు రవికే..



- కాంగ్రెస్‌తోనే అన్ని విధాలా న్యాయం..
- కులాలతో విచ్ఛిన్నం చేయడానికి చూస్తున్న బీజేపీ, బీఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పాలి
- నియోజకవర్గ మాదిగ నాయకులు విజయ్, రవికుమార్, బాలరాజు

వివరాలు 02లో..







# పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీకి బుద్ధి చెప్పాలి

(మొదటిపేజీ తరువాయి..)

అన్ని విధాలుగా మేలు జరుగుతుందన్నారు. ఇందిరమ్మ కుటుంబం ప్రాణాలు కోల్పోయి కాంగ్రెస్ కు అండగా నిలిచారని,అలాంటి కుటుంబానికి అండగా ఉండి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరూ కసిగా పనిచేయాలన్నారు. బిజెపి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందన్నారు.తెలంగాణలో బిఆర్ఎస్ ను తరిమినట్లు మతాల మధ్య చిచ్చు పెడుతూ జిఎస్టి పేరుతో సామాన్యులపై భారం మోపి దేవుళ్ళపై రాజకీయం చేస్తున్న బిజెపి పార్టీకి తరిమికొట్టాలన్నారు. రాష్ట్రంలో వైయస్సార్ హాయంలో జరిగిన అభివృద్ధి తప్ప కెసిఆర్ హయంలో అభివృద్ధి శూన్యమన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన 6 హామీలలో ఇప్పటికే 5 అమలు చేశాడని,మిగిలిన రుణమాఫీని ఆగస్టు 15 లోపు అమలు చేస్తారన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మొద్దన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యకు పాలకుర్తి నియోజకవర్గం నుండి 50 వేల పైచిలుకు మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం హరిపిరాల గ్రామానికి చెందిన గిరి లింగన్న, తల్లారి సైదులు, వెన్నం బాలాజీ, వేముల హరీష్, వెన్నం శివ, తోట నాగరాజు తో పాటు 30 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష,బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ వల్లపు గోపమ్మ మల్లయ్య, గ్రామాల ఇన్చార్జీలు కందాడి అశోక్ రెడ్డి, జాటోత్ రవి నాయక్,ధరావత్ సోమన్న,ఎడ్ల వెంకటరెడ్డి, సట్ల చరణ్, గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రతి కంఠం దేవేందర్ రాజు, ఇమ్మడి శ్రీనివాస్, మొగుళ్ల లింగన్న గౌడ్, తోట అశోక్, గోపి నాయక్, మేఘ్య, నాయకులు జక్కుల రాం రెడ్డి, మంద నరేందర్ రెడ్డి, సురేష్ చంద్ రెడ్డి, దీకొండ మధు,చెవిటి సధాకర్, చిన్న సురేష్, రావుల కిషన్ రెడ్డి, జితేందర్ రెడ్డి, వల్లపు నారాయణ, చామకూరి సోమయ్య, పాడియా రమేష్,హపావత్ సురేష్,అశోక్ నాయక్, మాదారపు ప్రకాష్,శీలం హరిత,సురేందర్ నాయక్, వీరబాబు, హైమద్ భాషా, కొమ్ము సోమయ్య, నరేష్,అన్వేష్,వీరన్న శోభన్ వెంకన్న సిద్దయ్య ప్రజలు పాల్గొన్నారు.



## మాదిగల సంపూర్ణ మద్దతు డాక్టర్ మల్లు రవికే..

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్న్యూస్)-చారగొండ వెంకటేష్ మే 11:** మాదిగలకు అన్ని విధాలా న్యాయం జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాదిగ నాయకులు మీసాల విజయ్, పోలే రవి కుమార్, గుద్దటి బాలరాజు, చింతల శ్యాం, చింతల రాజ గోపాల్ అన్నారు. శనివారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు స్వగృహంలో విలేకర్ల సమావేశం వారు మాట్లాడాతూ.. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు కులాల మధ్య చిచ్చు పెట్టి గెలువాలని చూడడం సిగ్గుచేటని వారు ఈ సందర్భంగా ప్రశ్నించారు. ప్రజల శ్రేయస్సు కోసం నమ్ముకున్న పార్టీకి అన్ని విధాల అందదండగా ఉంటూ పేదల అభివృద్ధి కోసం పాటుపడే డాక్టర్ మల్లు రవినీ కులం పేరుతో వ్యతిరేకించడం ఆ పార్టీ నాయకులకు తగదని హెచ్చరించారు. భారత రాజ్యాంగానే రద్దు చేస్తాం అని చెప్పే బిజెపి పార్టీకి ఎందుకు ఓటు వేయాలో దళిత గిరిజన బడుగు బలహీవర్గాలు ముస్లిం మైనార్టీ క్రిష్టియన్లు ఆలోచన చేయాలన్నారు. బహుజనవాదం అని చెప్పుకునే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేడు నియంత పోకడను అవలంబించే కేసీఆర్ దొర గడిలో బంధిగా మాట్లాడారు వారు వ్యంగంగా మాట్లాడారు. అలాంటి వారికి ఎందుకు ఓట్లు వేయాలో చెప్పాలని ప్రశ్నించారు. దేశాన్ని పదేళ్లు పాలించి మతాలతో చిచ్చు పెట్టి దేశ సంపదను కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పిన బీజేపీని ఓడించడమే ధ్యేయంగా పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ పుట్టినప్పటి నుండి మాదిగలు మద్దతుగా నిలుస్తున్నారని మాదిగలకు కాంగ్రెస్ పార్టీతోనే ఎంతో మేలు జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఎలా అధికారంలోకి తీసుకొచ్చామో కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీనీ ప్రధానమంత్రి చేయాలని కోరారు. అచ్చంపేటలో మాదిగలంత ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గెలుపు కోసం ఎలా కృషి చేశారో పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపుకు కూడా అలాగే మాదిగలు ఏకధాటిగా పనిచేయాలని కోరారు. ఎల్లుండి జరిగే నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేసి డాక్టర్ మల్లు రవినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అన్ని మండలాల ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతాగాళ్ల శ్రీను, వెంకటయ్య, నాయకులు మర్రిపల్లి వెంకటయ్య, కరుణాకర్, జగదీశ్వర్, జగదీష్, శివ, విజయ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## రఘువీర్ గెలుపునకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి భారీ రోడ్‌షో..

(మొదటిపేజీ తరువాయి..)

మెజారిటీతో రుజువు చేయాల్సిన బాధ్యత ప్రతిఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మీద ఉందని అన్నారు. ఎంతటి ఎండలో కూడా వేలాదిగ కదలి వచ్చి మాకు ఘనస్వాగతం పలికినందుకు ప్రతిఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో వచ్చిన మెజారిటీ కంటే ఎక్కువ మెజారిటీ వచ్చేలా, అత్యధిక ఓటింగ్ పోల్ అయ్యేలా అందరూ కలసి కట్టుగా పనిచేయాలని అన్నారు. అలాగే ఇండియా కూటమిలో భాగంగా మాకు మద్దతు తెలపడానికి కదిలి వచ్చిన సి.పి.ఐ(యమ్) కమ్యూనిస్టు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి.యల్.అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.











# కారు గుర్తుకు ఓటు వేసి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించండి



- క్రమ సంఖ్య 2 కారు గుర్తుకు ఓటేసి బంపర్ మెజారిటీతో గెలిపించండి: నల్లమోతు సిద్ధార్థ

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)–మే 11:** నల్లగొండ పార్లమెంట్ బి.ఆర్.ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి మద్దతుగా మిర్యాలగూడ పట్టణంలోని పలు వార్డుల్లోని గడపగడపకూ బి.ఆర్.ఎస్ యువనేత, యన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో క్రమ సంఖ్య 2 వద్ద ఉన్న కారు గుర్తుకు ఓటేసి కంచర్ల కృష్ణారెడ్డిని బంపర్ మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను నల్లమోతు సిద్ధార్థ కోరారు. ఆయన వెంట వార్డు కో–ఆర్డినేటర్లు అన్నభీ మోజు నాగార్జున చారి, యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, పశ్య శ్రీనివాస్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, ఆయా వార్డుల ఇంఛార్జీలు, బి.ఆర్.ఎస్ నాయకులు, వార్డు అధ్యక్ష కార్యదర్శులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.






## నాచారం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:** మాట్లాడడం డివిజన్‌లో బాబా నగర్ దర్గాలో జరుగుతున్న 51 సాలన యుఆర్ఎస్ షరీఫ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుమూల పరమేశ్వర్ రెడ్డి హాజరై దర్గా మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్, సీనియర్ నాయకులు మహిళ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండ హై స్కూల్‌లో సమ్మర్ క్యాంప్..

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)–మే 11:** మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్‌లో గల గోల్కొండ హైస్కూల్లో వివిధ స్కూళ్లకు సంబంధించిన విద్యార్థులకు సమ్మర్ క్యాంపును కరెస్పాండెంట్ బెల్లంకొండ ఉపేందర్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఈ సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు ఐ.ఐ.టి గ్రాండ్ టెస్ట్ ను ముప్పై మంది విద్యార్థులకు గురువారం నిర్వహించగా అందులో ఐదుగురు విద్యార్థులు శ్రీమాన్ రెడ్డి, సాత్విక్, వరుణ్, సాయి శ్రీ రామ్, యశ్వంత్ ఐ.ఐ.టి గ్రాండ్ టెస్టులో విజయం సాధించిన విద్యార్థులకు కరస్పాండెంట్ బెల్లంకొండ ఉపేందర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అజయ్ కుమార్, సమ్మర్ క్యాంపు కో ఆర్డినేటర్లు రాగిరెడ్డి నవీన్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కబ్జా కోరు, నియంతకు మరోసారి బుద్ధి చెబుదాం: భట్టి

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తిలో విచ్చలవిడిగా అవినీతికి పాల్పడిన కబ్జా కోరు నియంత పాలనను సాగించిన ఓ వ్యక్తిని వనపర్తి నియోజకవర్గ ఓటర్లు ఇంటికి పంపి , కాంగ్రెస్ అభ్యర్థి మేఘారెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపారని ఈ ఎన్నికల్లో కూడా మరోసారి నియంత కబ్జా కోరుకు ఓటుతో బుద్ధి చెప్పాలని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం పెబ్బేరు మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ కార్నర్ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డా.మల్లు రవికి మద్ధతుగా ప్రచారం నిర్వహించి, హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గ ప్రజలు 25400 ఓట్ల మెజార్టీతో తనను గెలిపించారని ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి బూతులో 3 నుంచి 400 మెజార్టీ ఇచ్చి నియోజకవర్గం నుంచి 50వేల మెజార్టీని ఇద్దామని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ తనయుడు రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ , సోనియా గాంధీ రుణం తీర్చుకోవాల్సిన సమయం వచ్చిందని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే ఆయన మంత్రి వర్గంలో మల్లు రవి కేంద్ర క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు చేపడతారని , అటు కేంద్ర ప్రభుత్వం , ఇటు రాష్ట్ర ప్రభుత్వం నిధులతో వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునేందుకు వీలుంటుందని నియోజకవర్గ ప్రజలందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా.చిన్నారెడ్డి, అభ్యర్థి మల్లు రవి, డీసీసీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని గెలిపించుకొని తీరాలి

- దళిత పొలిటికల్ జేఏసీ చైర్మన్ జయశంకర్

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్) –చారకొండ వెంకటేష్ మే 11:**

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ప్రస్తుతం పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవలసిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. శనివారం స్థానిక నాగర్కర్నూల్ సాయి గార్డెన్‌లో నిర్వహించిన దళిత పొలిటికల్ జేఏసీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ పొలిటికల్ జేఏసీ చైర్మన్ వంగూరు జయశంకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 13న. పార్లమెంట్ ఎన్నికల్లో మల్లు రవిని గెలిపించే విధంగా కృషి చేస్తామన్నారు. పేదల పెన్నిధి, పిలిస్తే పలికే మనసున్న నాయ కుడు, ఆపదలో పేదలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి అన్ని విధాల ఉంటూ ప్రతి ఒక్కరిని హక్కును చేర్చుకునే నాయకుడు, అపార రాజకీ యం కలిగిన నేత, ఆప్యాయంగా అందరిని అక్కున చేర్చుకునీ ఆదుకునే వ్యక్తి మల్లు రవి అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి మల్లురవిని 3 లక్షల మెజారిటీతో గెలిపించాలని ప్రజానీకానికి ఆయన విజ్ఞప్తి చేశారు. భారత రాజ్యాంగంలోని చట్టాలు అమల్లో ఉండాలన్న, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్న, అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. అందుకు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే సాధ్య పడుతుందన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా వాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నాగర్కర్నూల్ ప్రజలు అండగా నిలవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ఓటు వేయొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అవుట శ్రీనివా సులు, మీడియా ఇంచార్జ జెట్టి తిరుపతయ్య, మండల అధ్య క్షులు హుస్సేన్, సాయి, మహేష్ లతో పాటు పాల్గొన్నారు.



# రాహుల్‌కు దేశాన్ని అప్పగిస్తే అధోగతి పాలే!

- రేవంత్ జ్యూటాకోర్ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- నరేంద్ర మోడీని దేశం, ప్రపంచం గౌరవిస్తోంది
- రామ మందిర ప్రారంభానికి కాంగ్రెస్ మోకాలడ్డు
- ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేసి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు పంచుతాం
- వనపర్తి బిజెపి ఎన్నికల ప్రచార బహిరంగ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా






**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి):**

కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ బాబాకు దేశాన్ని అప్పగిస్తే అధోగతి పాలు చేస్తారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. శనివారం వనపర్తిలో భారతీయ జనతా పార్టీ నిర్వహించిన ఎన్నికల ప్రచార బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు రేవంత్ రెడ్డి జ్యూటాకోర్ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అపహాస్యం చేశాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్ల పాటు అధికారంలో ఉండి 12 లక్షల కోట్ల కుంభకోణానికి పాల్పడగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ నీతివంత పాలన సాగిస్తూ అవినీతి లేని నాయకుడిగా దేశం, ప్రపంచం గౌరవిస్తోందని అన్నారు. అయోధ్యలో 500 ఏళ్లుగా రామ మందిరం నిర్మాణానికి నోచుకోక హిందువులు మానసిక వేదన చెందితే నరేంద్ర మోడీ ఉక్కు సంకల్పంతో దేశంలో ఎక్కడ అల్లర్లు జరగకుండా అందరినీ ఒప్పించి రామ మందిర నిర్మాణం పూర్తి చేసి ప్రారంభానికి అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానిస్తే కాంగ్రెస్ పార్టీ ప్రారంభానికి రాకుండా హిందూ ధర్మం కలిగిన కాంగ్రెస్ నాయకులకు అడ్డు పడిందని చెప్పారు. హైదరాబాద్ లో రాహుల్ బాబా కాంగ్రెస్ పార్టీకి కాకుండా ఓవైసీ కోసం పరితపిస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు రైతు పెట్టుబడి కింద ఏడాదికి 15000 రైతుల ఖాతాలో జమ చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి మాట తప్పారని ధాన్యానికి క్వింటాలుకు 500 బోనస్ నిరుద్యోగ యువతకు వారి ఖాతాలో ఐదు లక్షలు జమ చేస్తామని విద్యార్థినీలకు స్కూటీలు ఇస్తామని చెప్పి ఏవి ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రతి నియోజకవర్గంలో ఇంటర్నేషనల్ స్కూల్ పెడతామని చెప్పి నేటికీ అతి గతి లేదన్నారు. రైతులకు డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తానని మొండిచేయి చూపారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు అడుగడుగునా కాంగ్రెస్ పార్టీ అవమానం చేయగా నరేంద్ర మోడీ సారథ్యంలో అంబేద్కర్ జన్మదినాన్ని గుడ్ గవర్నెన్స్ గా ప్రకటించినట్లు ఆయన తెలిపారు. 26 జనవరి రాజ్యాంగ దినోత్సవాన్ని సంవిధాన్ గా అంబేద్కర్ జన్మస్థలాన్ని అభివృద్ధి చేయడంతో పాటు లండన్ లో ఆయన చదువుకున్న కళాశాలను అభివృద్ధి పరిచేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపట్టిందని నాగపూర్ లో ఆయన పెరిగిన స్థలాన్ని కూడా జీవ భూమిగా నిర్మాణం చేసి 5 పంచ్ కేంద్రాలుగా తీర్థ స్థలాలుగా తీర్చిదిద్దిన ఘనత నరేంద్ర మోడీకి దక్కిందన్నారు. నాగర్ కర్నూల్ కు అనేక అభివృద్ధి నిధులు ఇచ్చామని కల్వకుర్తి నుంచి కొల్లాపూర్ మీదుగా నంద్యాల వరకు జాతీయ రహదారి విస్తరణకు 820 కోట్లు మంజూరు చేయడంతో పాటు సోమశిల వద్ద కృష్ణా నదిపై ఐకాన్ బ్రిడ్జి నిర్మాణానికి 1100 కోట్లు మంజూరు చేశామన్నారు. అచ్చంపేటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రూపకల్పన చేశామని చెప్పారు. భద్రాచలం వరంగల్ జోగులాంబ అమ్మవారి దేవాలయాలను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రసాద్ స్కీం కింద 100 కోట్లు ఇవ్వడం జరిగిందని చెప్పారు. రెండు లక్షల 15 వేల మందికి రుణాలు ఇవ్వడంతో పాటు 33,000 మందికి గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని కిసాన్ సమ్మాన్ నిధి పేరిట రెండు లక్షల మంది రైతులకు 6000 అందజేసినట్లు ఆయన తెలిపారు. కాశ్మీర్ లో 370 ఆర్టికల్ ను రద్దుచేసి ప్రశాంత వాతావరణం కల్పిస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 370 ఆర్టికల్ రద్దుచేసి తిరిగి అల్లకల్లోలం చేయాలని చూస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ వస్తే 370 ఆర్టికల్ రద్దు తో పాటు ముస్లిం మహిళల మేలు కోసం తీసుకువచ్చిన ట్రిపుల్ తలాక్ ను రద్దు చేస్తుందని జోష్యం చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ లు ఓవైసీకి భయపడి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరపడం లేదని తెలంగాణ సంపదను కాంగ్రెస్ పెద్దలకు దోచి పెడుతూ ఏటీఎం లా తయారయ్యారని మండిపడ్డారు. రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు మంజూరు చేసిందని జి.20 సమావేశాలను ఇంతకుమునుపేన్నడు నిర్వహించని విధంగా ఎంతో ఘనంగా జరిగపినట్లు ఆయన తెలిపారు. దేశానికి శాంతితోపాటు గౌరవ మర్యాదలు మరింత పెరగాలంటే నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ కు ప్రతి ఒక్కరూ ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ టి.ఆచారి, జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు, గద్వాల జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి, నాయకులు రావుల రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, సబి రెడ్డి వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్ గౌడ్, రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

---

## కాంగ్రెస్‌కు ఓటు వేయండి.. మల్లు రవిని గెలిపించండి

- ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మల్లు రవిని గెలిపించాలని ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పలు వార్డులలో పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాల బ్రోచర్ ను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి ఓటు వేసి గెలిపిస్తే ఆయన ఢిల్లీలో ఇందిరా గాంధీ మనవడు సోనియమ్మ కుమారుడు రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు ఓటు వేస్తారని ఆ తర్వాత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఏఐపిసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ ఆదిత్య రెడ్డి డిసిసి అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ పిసిసి సభ్యులు తైలం శంకర్ ప్రసాద్ బి. కృష్ణ నాయకులు కదిరే రాములు చీర్ల జనార్దన్ రాగి వేణు పరశురాం దివాకర్ యాదవ్ రోహిత్ రాగి అక్షయ్ కుమార్ బాబా అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



---

## కంచర్ల కృష్ణారెడ్డి గెలుపునకు ఇంటింటి ప్రచారం



**మాడుగులపల్లి, (నేటి ఫోకస్ న్యూస్)-మే 11:**

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కై చెరువుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గుండ్లపల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చెరువుపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. అనంతరం భారీ బైక్ ర్యాలీ తీయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి విఫలమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు బొర్రాజు సైదమ్మ సైదులు, గడ్డం కరుణాకర్ రెడ్డి, గుర్రం వెంకట్ రెడ్డి, చెరుకుపల్లి సోములు, బుర్రీ మల్లారెడ్డి, చెరుకుపల్లి రాజు, కట్ట ప్రవీణ్ రెడ్డి, కట్ట శివారెడ్డి, సైదులు జగన్, రమేష్, జనార్ధన్, నాగరాజు, నవీన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు






# ఉప్పల్ గడ్డపై భారీ బైక్ ర్యాలీ

- పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంటరీ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- బీఆర్ఎస్ శ్రేణులలో సమర ఉత్సాహం నింపిన భారీ బైక్ ర్యాలీ
- ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి
- జోరుగా సాగిన గులాబీ ప్రచారం
- రోజురోజుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ
- అడుగడుగునా ఘన స్వాగతం పలికిన ప్రజలు

నడువు నడవవే రామక్క సాంగ్‌లతో మరియు బైలెల్లి వస్తుండు.. మన లక్ష్మన్న...కారు గుర్తుకే మన ఓట్లను వేద్దాం బీఆర్ఎస్ ను గెలిపిద్దా.., దేక్ లెంగే..,మల్కాజిగిరి గడ్డ మీద,,, యుద్ధం మొదలో.. అనే పాటలతో హోరెత్తించారు.

**పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. చిల్కానగర్ నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై, ఉప్పల్ వరకు, ఉప్పల భగాయత్ బొప్పన చెరువు శ్రీకట్ట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు.ఆ తర్వాత ఉప్పల్ రింగ్ రోడ్డు మీదుగా..హబ్సిగూడ నుంచి రామంతపూర్ వరకు ప్రచారం సాగింది.**

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారంలో భాగంగా చివరి రోజైన మల్కాజిగిరి పార్లమెంటరీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా %దీ=హా% పార్టీ శ్రేణులతో కలిసి, ఉప్పల్ నియోజకవర్గం లోని సాగిన బైక్ ర్యాలీలో పాల్గొని, ఈ నెల 13 న జరిగే ఎన్నికల్లో %జుఎవీ% బ్యాలెట్ నెంబర్ .4 కారు గుర్తుకు ఓటు వేసి,భారీ మెజారిటీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతాలు పలుకుతూ, 100% గెలుపు మనదే అంటూ, భారీ ఎత్తున నియోజకవర్గం అన్ని డివిజన్ ల నుండి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున వేలాది సంఖ్యలో తరలివచ్చి ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు ఎండి ముస్తాక్, రామంతపూర్ మాజీ కార్పొరేటర్, గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు, సిహెచ్ వెంకటేష్, శ్రీకాంత్ గౌడ్, సిద్ధిక్ రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

---


## ఉన్నత చదువులు చదివి, పార్లమెంట్ అభ్యర్థిగా మా ముందుకొచ్చిన

# ప్రవీణ్ కుమార్‌కే మా ఓటు..

- పేదోడి తలరాతలు మారాలంటే ఆర్ఎస్‌ను గెలిపించుకుందాం..
- ఇది నాగర్‌కర్నూల్ పార్లమెంటు ప్రజల నినాదం..

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ మే 11:**

సారు మీరు గెలవాలి పేదోడి తల రాతలు మార్చాలి, మీ సంకల్పం, మీ ధ్యేయం, మీ ఆలోచన అన్ని పేద ప్రజల అభివృద్ధి కోసమే చేస్తున్న మీ ప్రయత్నానికి మేము మీ వెంట ఉంటామంటూ నాగర్కర్నూల్ పార్లమెంట్ ప్రజానీకం కోడైకొస్తుంది. మా వాడకొచ్చి, మా బడికొచ్చి నలుగురు పిల్లలున్న తరగతి గదికొచ్చి, బడి బంజేసిన పిల్లలు తిరిగి బడికి రావాలని చూస్తున్న మీరెందుకు సార్ అంత తపన పడ్డారు. మా తల్లిదండ్రుల కంటే ఎక్కువగా, పేదోడికి సదువే కావాలని గుర్తించి ఆకలేస్తే అక్షరాలు తినమన్నరు. భయపడే మా బిడ్డలకు ఎవరెస్టు ఎక్కించి ధైర్యాన్ని నేర్పి%శీ%చారు. అమ్మనాయిన ఏకైక సంతానాన్ని గాబురంగా పెంచినట్టు, వారానికి చికెన్ మటన్ గుడ్డు పెట్టి గురుకుల్లో మరీ మమ్ముల ఆరోగ్యంగా పెంచితిరి సార్, ఎందుకు సార్ ఈ పేదింటి బిడ్డలంటే మీకు అంత మక్కువ, మంచి మంచి లేబర్లను తయారు చేసే మా కుటుంబాల నుండి, మంచి మంచి డాక్టర్లను, ఇంజనీర్లను, లాయర్లను, ఉన్నత పదవులు పొందే విధంగా తయారు చేసిన మిమ్మల్ని మేమెట్ల ఇడుస్తం సార్ అసలు ఇడిసేదే లేదు. నీ వెంటే మా ప్రయాణం అంటూ పార్లమెంటు ఎన్నికల్లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెంట అడుగులో అడుగు వేస్తూ ముందుకు వెళుతున్నారు ప్రజానీకం. పది చదివిన తరువాత గురుకుల హాస్టళ్ల ఏతం"మీరున్నప్పుడుఇది ప్రతి పేద కుటుంబం పలికిన నినాదం, ఇయ్యాల మీరు మా ప్రాంతం నుండి పార్లమెంటుకు పయణమయ్యింరు, మీ రుణం తీర్చుకునే పొద్దైంది సార్, మీకు ఓటేసి మిమ్ముల గెలిపించుకుని తీరుతాం సార్, మా బిడ్డలకు మీరైతేనే ఆసరైతరు, మా పిల్లల భవిష్యత్తు పేదోడి తలరాతలు మీతోనే మారుతాయి సార్ అంటూ నాగర్ కర్నూల్ పార్లమెంటు ప్రజలు ముక్తకంఠంతో ముందుకొస్తున్నారు.






# శానంపూడి సైదిరెడ్డి గెలుపు కొరకు గడపగడపకు విస్తృత ప్రచారం

**మాడ్గులపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 11:**

మాడుగులపల్లి మండల కేంద్రంలోని కుక్కడం గ్రామంలో 40 మరియు 41వ బూత్ లలో నల్లగొండ పార్లమెంటు అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపు కొరకు గడపగడపకు విస్తృతంగా ప్రచారం చేసిన భారతీయ జనతా పార్టీ బూతు అధ్యక్షురాలు గుడుగుంట్ల నాగరాణి, "ఏక్ బార్ మోదీ సర్కార్" అనే నినాదంతో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ అభ్యర్థి సైదిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.జే.పీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల శ్రీనివాస్, కిసాన్ మోర్చా కార్యవర్గం సభ్యులు బంటు వెంకట్ రెడ్డి, మధు, వెంకీ, పల్లి, మణి, రఘు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.